“ఇతర కళాశ్రీలు కూడ తెలుసుకొని వెళ్ళ సం వాళ్ళ చాకచక్యం ఆ కీలకం తెలుసుకోగలిగిన ప్రతీవాడు దొంగ అయ్యేందుకే ప్రయత్నిస్తాడు. అలాగే కొలల కోశ రాత్రింబవలు పనిచేస్తే చాలు...ఆ విద్య కరతలామలకం అయిపోతుంది. ఏ విద్య అయినాసరే పట్టుపడ్డాక పరమార్థి పరయినా మార్పించడం ప్రయత్నతరం కాదు” అంటాడు చిట్టాడు. “సంకల్ప, వికల్పాలు మానవుని మనః ప్రవృత్తులమీద ఆధారపడి ఉంటాయి. మానసిక శక్తుల్ని మలుచుకో గల శక్తి మానవ చాకచాక్యం. సైతం బుద్ధ లాంటి మనస్సుని కోరిన రూపంలోకి దిద్ది తీర్చుకోగలడు” అంటుంది చిలకమ్మ.

ఇవి వారి మనఃప్రవృత్తులు. వారిద్దరూ తమ ప్రవృత్తుల్ని అధిగమించలేకపోతున్నారు. చిట్టాడికి చోరకళ యిట్టే అలవడిపోయింది. ఆ కళలో అతనిది అందెవేసిన చెయ్యి. చిలకమ్మరాళ్ళ జూకాలు చిట్టాడే దొంగిలించాడనడానికి ఇంతకన్న వేరే ప్రత్యక్ష ప్రమాణం ఏం కావాలి? పోలీసుల దాకా పాక్కింది ఈ ఖబురు. చిటికలో చిట్టాడిచేతికి బేడీలు వేసేసి చిలకమ్మముందు నుంచోబెట్టి ‘ఈ కేడిగాడేనా నీ జూకాలు దొంగిలించింది!” అని అడిగాడు పోలీసు కాన్‌స్టేబుల్ చిట్టాడిరెక్క పట్టుకొని ముందుకిలాగి. చిలకమ్మ భయంతో తల్లిని గట్టిగా పట్టుకుంది.

“చెప్పమ్మా చెప్పు! భయపడకు! వీణ్ణి నిలువునా తీసేసినా పాపంలేదు. వీడి చర్మం ఒలిపించేస్తాను. జైలులోకి పంపించేస్తాను. నువ్వుగనక ‘ఊ, అన్నావా! దుమ్ముగులి పామే! పోలీసోళ్ళ కళ్ళల్లో దుమ్ముకొట్టేస్తావా దొంగవా”... అని మెడ పట్టుకొని ముందుకి గెంటుకొచ్చాడు పోలీసోడు చిట్టాణ్ణి. చిట్టాడు పిల్లవాడిచేతిలో బంతిలా ఉన్నాడు పోలీసువాడిచేతిలో.

“అమ్మబాబోయ్! చిట్టాడు జైలుకి వెళ్ళిపోతే ఎలాగ? కొరడాతో కొట్టేసి కొట్లో పారేస్తారా? దొంగాటలోకూడ తను ఎప్పుడూ చిట్టాడిని పోలీసాడికప్పగించలేదు. ఇప్పుడు మాత్రం ఎలా ఒప్పుకుంటుంది? “ఊహూ... వీడు. కాదు...” అని గట్టిగా అరిచింది చిట్టాడికేసి చూడకుండానే పదేళ్ళ చిలకమ్మ కొటుకకళ్ళు నులుపుకుంటూ! దాంతో కథ అడ్డం తిరిగింది. సి. ఐ. డి. సిగ్గుపడిపోయాడు. పోలీసువాడు పళ్ళు పటపటా కొరికేడు చిట్టాడిని విడిచిపెట్టేసి. పోలీసు డిపార్టుమెంటుకే తలవంపులు తెచ్చిపెట్టింది చిలకమ్మ! అందరూ వెళ్ళిపోయారు. చేతులు విసురుకుంటూ వెళ్ళిపోతూన్న చిట్టాడిని తీక్షణంగా చూస్తూ నిలబడిపోయింది చిలకమ్మ. “పచ్చిదొంగ!” కాను అదే విగ్రహం! ఆ కోకి నిక్కరు, అతుకుల గళ్ళచొక్కా, వుద్దుటి ముందరికి



# దొంగ



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్శనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయితు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మూసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పీ. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోర్కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను. నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

## వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచిలు. ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సామ్‌గంజ్ పాత పోలీసుస్టేషను ఎదుట.

## చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో బలహీనులయి, నాశనమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒక వంతు ధాతువుకు 80 వంతుల రక్తం నష్టమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటిలో నొప్పులువల్ల, బుడ్డ వరిబీజాల్ను, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు, కుటుంబ నియంత్రణమార్గాలు, యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 2-50. పోస్టు ఖర్చు ఉచితం. ఇవి క్రిందిచోటే దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, అశోకనగరు. ఏలూరు, ఆంధ్ర' కు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకూ పంపబడును.


## ★ హోంగ ★

పడిపోతూన్న ఆక్రోశపు ప్రత్యక్షంగా నిద్రపోతూన్న తనమీదికివంగి చెవిపట్టిలాగి రాళ్ల జూకాలు లాక్కుంటున్నాడు. "తను నిద్రలో "అమ్మోయ్!" అని అరవబోయింది. గట్టిగా నోరు నొక్కిని "అమ్మాళ్ళతో చెప్పకేం?" అని జాలిగా చూస్తూ వెళ్ళిపోయాడు.

చిలకమ్మ చిన్నపిల్ల అయినా హృదయం గంభీరమైంది. తను ఎవ్వరికీ అర్థంకాదు. అంత చిన్నపిల్లని అర్థంచేసుకుందుకు ఎవరు ప్రయత్నిస్తారు? ఆ లేతహృదయం లోతులు ఎవరికి కావాలి? కళ్ళంట నీళ్ళు గిర్రున తిరిగాయి. ఆ నీళ్ళలో చిట్టాడుకూడ రిప్పువ తిరుగుతున్నాడు. అర్థరాత్రివేళ కూడ, లక్ష మందిలో ఉన్నా, తను అతన్ని కనుక్కో కలదు.

రాత్రి తెల్లవార్లూ ఒకటే కలవరింతలు. కలలోకూడ పోలీసుచేతిలో ఉన్న చిట్టాడే కళ్ళకు కట్టినట్లు ఉన్నాడు. "అమ్మాళ్ళతో, చెప్పకేం" అన్న మాటలు చెవుల్లో గింగురుమంటున్నాయి. ఇవి తప్ప వేరే ప్రపంచమేమీ తనకి కనిపించడమే లేదు. ఒళ్ళు సలసలా మసిలిపోతూంది. కూతురు భయపడిపోయిందని చెల్లమ్మ దిష్టి తీయించింది. విభూతులు పెట్టించింది. రక్షరేకులు కట్టించింది. మొక్కులు మొక్కింది. మూడు రోజులు మూసినకన్ను విప్పలేదు చిలకమ్మ! దాంతో జూకాలసంగతి మాసిపోయింది.

చెల్లమ్మ చాలా చమత్కారంగల మనిషి. మిల్లులో కూలిపనిచేసి ... డబ్బ్యాలుదంపి, కోరాలుకొట్టి, తాకట్టుపట్టి తూరుపేటలో ఒక చిన్న పూరిపాక వేసుకుంది. చేతికి బంగారు మురుగులు, మెళ్లో పులిచేరునాను, శంఖాలతావళం, పుస్తెలతాడు, చెవులకి దుద్దులు, చెంపస్వరాలు... జాత్తిమీద నాగరం, చేమంతిపువ్వు ... కాళ్ళకి కడియాలు, గొలుసులు, చేయించుకుంది. చిలకమ్మకి తెల్లరాళ్ళ దుద్దులు రాళ్ళజూకాలు, ముక్కుకి 'శ్రీ' బేసరు, చేతికి ఉంగరాలు... కాళ్ళకి పాంజేబుపట్టాలు... జడకి కుచ్చులు అవీ చేయించింది. గుట్టుగా, పొదుపుగా సంసారం నడుపుకుని కూతురికి గొప్ప సంబంధంచూసి పెళ్ళి చెయ్యాలని కోరిక. చెల్లమ్మ కున్నదల్లా ఆ ఒక్క కూతురే! చెల్లమ్మ మొగుడు చిలకమ్మ పుట్టగానే మిలిటరీలోకి వెళ్ళిపోయి ఎవత్తెనో పెళ్ళిచేసుకొని అక్కడే ఉండిపోయాడు. అందుచేత ఆ ఒక్కగానొక్క కూతుర్ని పెన్నిధిలా చూసుకుని మురిసిపోతూంది చెల్లమ్మ. ఆ మాటకొస్తే చెల్లమ్మే కాదు. ఆ పేట పేటంతా, చూసినవాళ్ళంతా మురిసి

పోతారు. చిట్టాడికయితే పంచప్రాణా లూను. పుట్టగానే చిలకమ్మ పేరుపెట్టింది చిట్టాడే! కానీ చిలకమ్మ తలిదండ్రులికి నోచిపుట్టలేదు. తల్లిని మింగేసింది 16 వ యేట. తండ్రి ఉండీ లేనివాళ్ళల్లోనే జమ. తల్లి పోగానే ఆస్పత్రిలో ఆయాగా చేరి ఒక యాభైకి తక్కువ కాకుండా సంపాదించు కుంటూంది. కానీ ఆ చిట్టాడే తనకి గొంతుకి పట్టుకుని కూర్చున్నాడు. చిక్కు విడని ప్రశ్నే! గాలిదుమారంలాగే వచ్చి పడ తాడు.

అల్లంత దూరాన్నుంచి వస్తూన్నా డంటేనే తనకి ఆనవాలు. అతను నడు స్తూంటే చిటుకు-చిటుకు చప్పుడవుతుంది. దగ్గ రకు వచ్చేవరకు లేసు అల్లుకుంటూనే కూర్చుం టుంది. చిట్టాడితో వచ్చిన సెంటువాసనలు గుడిసంతా గుమ్మెత్తిపోయింది నిముషంలో.

"హలో! మైడియర్ చిలకా!" ఈల పాటతో పిలుస్తూ దగ్గరకు వచ్చాడు చిట్టాడు చిటికలు వేసుకుంటూ.

"ఏమిటి ఈ గోరువంక భాషా నువ్వూను ...ఎక్కడికి పోగ్గా తయారయ్యావు!" అంది కనుబొమ్మ లెగరేస్తూ లేసు అల్లుకుంటూనే.

"ఈ సిపాయీ కూతుర్ని తీసుకొని... మాయింటి మహాలక్ష్మిని చేసుకొని... గృహ ప్రవేశమవుదామని!"

తన మెడచుట్టూ ఉన్న రుమాల్ని తీసి చిలకమ్మ మెడకేసి లాగుతూ అన్నాడు.

చిలకమ్మ కదలలేదు.. మెదలలేదు. నోరు విప్పకుండా అలాగే కూర్చుని అతని అందాన్ని పోగుచేసుకుంటూంది కళ్ళతో. ఆ కాకీ నిక్కరూ, నిలంరంగుబద్దీల చొక్కా కాలరుచుట్టూ పోగ్గా మెడకి చుట్టుకున్న గళ్ళ రుమాలు. చేతికి వాచీ...అంతా యన్. టి. రామారావులా...దొరతనమే గానీ దొంగతనం అతనిలో ఏమూల దాగిఉందో.

ఆమాట తలంపుకి రాగానే ఆమె గుడ్లురిమి చూస్తున్నట్లే ఉంది. ఆమెలో ఏమేమి భావాలు, కోరికలు, తలంపులు కలియదీస్తున్నాయో మరి!...

"ఏమిటి ఆలోచిస్తున్నావు మైడియర్ పేరట్!"...అని ఒక్కసారి మొహం మీదికి వచ్చి ఊదాడు చిట్టాడు చిలిపిగా.

"అహ్హ ఏమీ లేదు!..."

"అయితే...త్వరగా పదమరి!..."

"నేను నీతో ఇకమీద ఎక్కడికీ రాను!...

తలవని తలంపుగా విన్న ఈ మాటకి చిట్టాడు తట్టుకోలేక పోయాడు.

"ఏం?"

'నువ్వు ముందు దొంగతనం మానె య్యాలి!

"మరినిన్ను దొరసానిని చెయ్యొద్దా చిలక రాణీ!

"వేరే చెయ్యద్దు ముందుకు. దొంగాడి పెళ్లాం దొరసానే! అందుకే నీతో..."

"మరి జీవనం?"

"ఉద్యోగం చెయ్యి!"

"ఔను. తేరగా కుప్పగా పోసుకొని కూర్చున్నారు ఉద్యోగాలు...! ఒకవేళ దొరికితే మాత్రం కడుపునిండని కూలిడబ్బు లేగా దక్కేవి. కష్టానికి కాలం కాదిది. న్యాయానికి మనం నోచుకోలేదు. నీకేంది తెల్సు! శ్రీరంగనీతులు చెప్పే ఆశే గానీ... గువ్వపిట్టలా గూట్లో కూకుంటే కూడొ స్తుందా! మూడుగోజులు చేసే ముప్పయి రోజులు పస్తే...దొరలా బతకాలంటే!...

దొంగతనమే... చెయ్యాలి!... చిలకమ్మ కుడ్లు ఉరిమి చూస్తున్నాయి!

"కోటివిద్యలు కూటికొరకే! సాలీసాలని కూటితో బతికే బదులు పస్తేనయం!" ఆతడు తేల్చిన సారాంశం అది.

"ఎందుకు చాలదు... నేను డాక్టరమ్మ దగ్గర ఆయాపని చేస్తున్నాను. నువ్వు కాంపౌండరుగా ఉండు...మనకుంటే మనుగడకేమీ లోటు లేదు...పరువు ప్రతి ష్ఠతో బతకాలని అనుకోవాలే గానీ...

చిలకమ్మ ఆవేశం అతణ్ణి హతాశుణ్ణి చేసింది. చిట్టాడు చిలకమ్మని సీతాకోక చిలుకని చెయ్యలేక పోతున్నాడు...కాని ...చిలకమ్మ అతని మనుగడనే మార్చెయ్యా లనిగదా చూస్తూంది...అతని అహం దెబ్బ తింది. "సరే...అయితే నువ్వు రావద్దులే... నే వెళ్ళిపోతున్నాను. ఈ చిట్టాడికి పట్ట ణంలో యిదేనా చిలక!" అంటూ విసు రుగా వెళ్ళిపోయాడు చిట్టాడు.

చిలకమ్మ వదురూ బెదురూ లేకుండా అలాగే కూర్చుని లేసు అల్లుకుంటూంది. తన జీవితమంతా చావుబతుకుల మధ్య చెలగాటంలా ఉంది! తను అతనిమీద పెట్టు కున్న ఆశాలతని త్రెంపుకోలేక పోతూంది. ఉజ్జ్వలంగా ఉద్యోగం చేసుకొని పొట్ట పోసుకుంటే ఎంతసంతోషంగా ఉంటుంది! ఎంతో వాన మారిమారి వచ్చినట్లు చిట్టాడు ఊరికి...ఊరికీ మధ్యన మారిమారి తిరుగు తున్నాడు. కాని అతను అందరిలాంటివాడు కాడు. ఒక్క దొంగతనం మినహాయిస్తే... అతనికి తనమీదవున్న ప్రేమలో తనదెన్నో వంతు! కాని ఇద్దరి ఆశయాలు...ఆశలు ఏకదృక్పథంలో నడిచినాగాని 'పెళ్ళి' అనే ఫుల్ స్టాప్, దగ్గరకు వచ్చిచేరేలా కనిపిం చడం లేదు దానికి మూలకారకురాలు "చిల కమ్మే" అంటాడు చిట్టాడు.

"చిట్టాడే!" అంటుంది చిలకమ్మ.

"నువ్వా జీవనం విడిచిపెట్టెయ్యి! చిన్న తిరుపతి వెళ్ళి పెళ్ళి చేసుకుందా" మంటుంది చిలకమ్మ.

"పెళ్ళి చేసుకోవాలని అనుకుంటే నా జీవనాన్ని గురించి అడగవద్దు!" అంటాడు


## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్లచేయు టమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు అవన్నుల జేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమ ను ఉత్పన్నగించుచుండుట, నడుములో నొప్పి మూత్ర మాంద్యము, [illegible] నమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. ప్రా రంభదశలతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం, ఆకలి గొంతు నొప్పి యుండుట, దురదలు, కాళ్ళలో [illegible], శరీరమంతా పొట్లు, [illegible], కంటిపొరలు, కీళ్ళు, గడ్డలు, దాం తపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధుల నెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది రోగబాధలనుండి నివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యునాని వైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల సారవస్తు ములు, ప్రాకృతిక క్షారముల సారముతో తయా రైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు బాధాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొంచెం వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవింప వచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహార ముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికర మైన ఆహారము తినేందుకై రోగులు యిదివర కటికంటే యెక్కువరకాల ఆహారపదార్థముల తినకొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కర పత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును


దర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము

Venus Research Laboratory (A. P. W)

P- O Box No. 587,- Calcutta.



రెమీ హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.


సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశీ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.


## ★ దొంగ ★

చిట్టాడు. చోరకళ అతని ఉగ్గుపాలతో రక్తంలో రంగరించుకునిపోయిన ఈ జీవనాన్ని విడిచిపెట్టడం అతని తరంగాదు. ఆ విద్యలో అతని కలవడిన హస్తలాఘవానికి ఏదైనా యూనివర్సిటీ ఉంటే తప్పక మెడల్ వచ్చే ఉండేది. తెనుగులో బిరుదివ్వాలంటే గజదొంగ అనవచ్చు. పిక్ పాకెట్‌లో ప్రసిద్ధికెక్కాడు అదేదో రాయ్ బహుదూర్, బిరుదులాగ.

అతను భుజాలు విరుచుకుంటూ వెళ్ళిపోయిన తర్వాత ఎంతసేపో చిలకమ్మ తనలో తనే తలపోసుకుంటూ కూర్చుంది. చిట్టాడిని ఎలా దిద్దాలి? ఇదే సమస్య చిలకమ్మ ఇరవైనాలుగు గంటలూ నీడలా వెన్నంటి వేధిస్తూంది. తీరా చూడుబోతే పడాక మొదటికే మోసం వస్తే! పుట్టుకతో పుట్టినబుద్ధి పుడకలతోగాని పోదని పెద్దలు చెప్పనే చెప్పారు. నైజ గుణానికి గుడ్డికంటికి మందే లేదు. ఛీ తనొక దొంగాడి పెళ్ళామా! పుట్టే పిల్లలు పిక్ పాకెట్ గాడి పిల్లలుగా పెరగాలా? ఆనాటి సంఘటనతో చిలకమ్మ చిట్టాడిని పూర్తిగా పోగొట్టుకున్నట్లే!

భౌతికంగా ఒకర్నొకరు పోగొట్టుకున్నా మానసికంగా అనుబంధాలు తెగిపోవడం లేదు. అవి ఇద్దరి హృదయాల్లోను గూడు కట్టుకుని కూర్చున్నాయి. "చిట్టాడు యికరాడు!" కలవరిస్తూంది చిలకమ్మ! తన కలలన్నీ కరిగిపోయాయి. ఆశలన్నీ అడుగంటిపోయాయి. తనీ ప్రపంచంలో సాధించగల్గింది ఏముంది గనక? చిలకమ్మ జీవితానికి శిథిలత ఏర్పడింది. కళ్ళల్లో నీళ్లు కాపుర ముంటున్నాయి. రాత్రయితేచాలు ఆలోచనలు సాలెగూడులా అల్లుకుంటున్నాయి. ప్రకృతి కూడా తాపంతో తన్నుకుంటూంది. వానలేని పిడుగులా వచ్చి పడ్డాడు చిట్టాడు. చిట్టాడితో కూడ వచ్చిన వేడిగాడ్పుకి గుడిసంతా వేడెక్కిపోయి వట్లయింది.

"చిలకా! రామచిలకా!...అలవి కాని ఆపదవచ్చిపడిపోయింది. తెలుసున్న పోలీసోడు వెంటబడ్డాడు!" మళ్ళీ ఏదో ముప్పు ముంచుకొచ్చింది. చిలకమ్మకి నిలువు గుడ్లు పడిపోయాయి.

చిలకమ్మ జవాబుకి ఎదురుచూడకుండానే చిట్టాడు పేంటుజేబులోంచి ఒక మల్లె మొగ్గల క్రొత్త నెక్లెసు తీశాడు.

"ఇదిగో చూశావా! దిన్ని కంటికికనిపించకుండా ఎంత తెలివితేటలతో దాస్తానో!... ఇప్పుడప్పుడే పెట్టుకోవద్దు. నీకోసరమే ఎత్తుకొచ్చాను. నువ్వు మెడలో పెట్టుకుంటే చూసి మురిసి పోదామని! కోరికగా ఉంది. డాబాఇంట్లో రాత్రి పెళ్ళి అవుతోంది..."

"పెళ్ళికూతురు మెళ్ళోంచి ఎత్తుకొచ్చావా?" ఒక్క కేక పెట్టింది చిలకమ్మ వెర్రిగా గుడ్లు పెద్దవిచేసుకొని.

"ఛీ! నేనంటే నీకెందుకంత అనుమానం! ఒక శుద్ధమూర్ఖుడిలాగ...బందిపోటు దొంగలాగ చూస్తున్నావు. పదళ్ల పిల్ల మెళ్ళో మెరుస్తూంటే ... వెనకనుంచి కొట్టుకొచ్చేశా!..."

"వాళ్లు ఎంత బాధపడుతూంటారో! వెళ్ళి ఇచ్చేసిరా పో!" ఆవేశంతో అరిచింది చిలకమ్మ.

"పిచ్చి చిలకా! ఎందుకంత భయపడతావ్? వాళ్ళకిదో లెక్కా ... కోటికి పడగలెత్తి ఉన్నారు. నాకు టైము లేదు. నువ్వు దీన్ని ఎలా దాస్తావో!...జాగ్రత్తగా, పిట్టకికూడ తెలియనీయకు సుమా! అది... నీకో వరమే..." ఆ మాటలు బయట గాలిలో కలిసిపోయాయి. అతను గాలిలో కలిసిపోయాడు. చిలకమ్మ చైతన్యంలేకుండా అలా కళ్ళప్పజెప్పి చూస్తూ నిలబడిపోయింది.

ఆ రాత్రంతా చిలకమ్మకి కంటిమీద కునుకే లేదు. తోటకూర నాడే తను చెప్పేసి ఉంటే? మొక్కై వంగనిది మానై వంగుతుందా? ఆనాడే కనక తను 'ఊఁ' అని ఉంటే? ఛీ... కానీ... వచ్చినోడు తిరిగి కటకటాల్లోకి పోతే? రెండుమూడు సంవత్సరాలదాకా పాతకేడీని పరాయించుకు తింటారు. చిలకమ్మ విచార సాగరం అయిపోయింది. పోలీసోళ్ళ ఘోరాలోనే బ్రతుకంతా తెల్లవారుతూంది. రేపో నేడో పట్టేసుకుంటారు. జైల్లోతోసేస్తారు. అంతే ఆడిరాతంతే. ఎక్కడ దొంగతనం జరిగినా ఈణ్ణే ఎత్తుకెళ్తారు ... జీవితమంతా ఇలా ఎన్నాళ్ళు కళ్లు కాచేలా కాచుకొని కూర్చోగలదు? చిట్టాడికి తన హృదయం చీల్చి చూపించినా అర్థం కాదు. అతడు తన హృదయపథంలో వేళ్లు పాతుకుని కూర్చున్నాడు. ఒకటి రెండు వేళ్ళతో కూల్చి పారెయ్యడానికి కిదేమయినా కాలీ పవా? ఇదేదైనా సినిమాకనకనా రీలుమార్చి రీలు పెట్టడానికి. తిరిగి వచ్చాకమాత్రం... చిట్టాడు తిరుగుతాడా? మారుతాడా? కలలోమాట! ఆలోచనతోనే తెల్లవార్చేసింది. లేచీలేవడంతోనే పోలీసు స్టేషనువైపుకే బయలుదేరింది. అంతా తను ఎదురుచూసినట్టే అయింది. అనుకున్నదంతా అక్షరాలా జరిగింది. ఎనిమిది గంటలకల్లా నగల వర్తకుడితో పోలీసోడు, పోలీసోడితో తనుకూడా పోలీసు స్టేషనులోకి దూరింది.

ఇన్‌స్పెక్టరు చిలకమ్మని తీవ్రంగా చూశాడు. ముఖం చూసీ చూడడంతోటే ముఖకవళికల్ని ఆకళించుకునే శక్తిగల అతనికళ్లు చిలకమ్మని శంకించలేకపోయాయి. కానీ తన విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చు




చిత్రం: ఎమ్. వెంకటేశ్వరశాస్త్రి, కాకినాడ.

కునేందుకు ముందు కుర్చీలో కూర్చుని.

"ఏయ్! ఎవరు నువ్వు?" అడిగాడు అధికారంగా!

"దొంగని!"

ఇన్‌స్పెక్టరు ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు.

"దొంగవా?" అన్నాడు అప్రయత్నంగానే.

'ఈ నెక్లెస్ తీసింది నేనేనండి!" అని ఆ నెక్లెస్ అతనికి అందించింది.

"ఎప్పుడు తీశావు?" అడిగాడు నెక్లెస్ అందుకుంటూనే.

"నిన్న!" తొణకకుండా సమాధానం చెప్పింది చిలకమ్మ.

"ఎన్నిగంటలకి?" నెక్లెస్ బాగా పరీక్షిస్తూ అడిగాడు ఇన్‌స్పెక్టరు.

"రాత్రి పదిగంటలకి!"

"ఎలా తీశావు?" నోట్లో పెన్సిలు పెట్టుకొని ఆలోచిస్తూనే అడిగాడు.

"రాత్రి సినిమానుంచి వస్తూంటే ఆ పిల్ల దారితప్పిపోయింది. దారిచూపిస్తానని పుంతలోకి తీసుకొనిపోయి మోసంచేశాను" అలా కరెక్ట్ ఆన్సర్ చెబుతూంటే అనుమానించడానికి అవకాశమిస్తేగా!... అతనొకసారి చిలకమ్మని క్రిందనుంచి పైదాకా చూశాడు! తన్ను బుట్టలోపెట్టి బోల్తాకొట్టించేస్తున్నట్లున్నాయి చిలకమ్మ చూపులు...చిలకమ్మ కవేవీ పట్టినట్లు లేవు.

"ఏయ్ 304 ... కేసు రిజిస్టరు తీసుకొనిరా!..."అని కేక వేసీ వెయ్యడంతోనే టేబిల్ మీదికి రిజిస్టర్ వచ్చిపడింది. కేసు రిజిస్టరు తిరగేస్తున్న అతనికళ్ళు మధ్యమధ్య చిలకమ్మనికూడా తిరగేస్తూనే ఉన్నాయి.

ఇంతలో 304 ఒక పెద్దమనిషిని, ఒక పదేళ్ళలోపు అమ్మాయిని వెంటబెట్టుకొచ్చి ఇన్‌స్పెక్టరు చెవిలో ఏదో ఊదాడు. వాళ్లని బెంచిమీద కూర్చోపెట్టి వెళ్ళిపోయాడు 304.

"ఈనగ మీదేనాండీ?" అని ఆ నగని చూపిస్తూ అడిగాడు ఇన్‌స్పెక్టరు.

"ఔనండీ!"

"ఈనగ ఈపిల్ల మెళ్ళోంచే తీశావా?" అని చిలకమ్మకేసి తిరిగి అడిగాడు ఇన్‌స్పెక్టరు.

"ఔనండీ! అంటె చిలకమ్మ ఆ అమ్మాయికేసి చూడకుండానే.

"చిట్టాడు నీకేమవుతాడు?" అని అడిగాడు ఇన్‌స్పెక్టరు అర్థయుక్తంగా నవ్వుకుంటూ.

చిలకమ్మ కొంచెంకూడ కదలలేదు.

"చిట్టాడెవరండీ?" అంది ఎరగనట్టు.

"అయితే అతన్ని నీకు తెలియనే తెలియదన్నమాట!...అంతేనా?"

"అతనెవరో నాకు అసలేమీ తెలియదండీ!" అంది అయోమయంగా చూస్తూ.


చిలకమ్మ వాఙ్మూలం పూర్తిఅయింది, కేసు బలపడిపోయింది. వెంటనే 304 వచ్చి చిలకమ్మని లాకప్‌లో ఉంచాడు. చిలకమ్మ పెదిమెలలోనుంచి ఎవరికీ అర్థంకాని ఒక చిరునవ్వు...పెదిమెలలోనే లీనమయిపోయింది. పోలీసువెనకాల వెడుతూన్న చిలకమ్మ తను చేస్తూన్న పనికి తనలో తనే ఉప్పొంగిపోతూంది.

చిట్టాడికి ఇతర కేడీల మూలాన విషయం అంతు చిక్కగానే ఆశ్చర్యం వేసింది. తన

**PAKCO ప్యాకో** స్లో-స్పీడ్, కోలు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—


* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* ఆటోమాటిక్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-




సర్వీసులో శ్రేష్ఠమైనదిగ నిరూపించబడినది

సిల్వర్

**ఎక్సైడ్**

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టరన్) ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు స్టేట్సుకు ప్రధాన ఏజెంట్లు

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా


ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.

# ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన

## దేవి పిల్సు వాడండి




**SEENU & CO.,** 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 21. GRAMS 'ORCAS' (ESTD 1946) PHONE. 55357

(ADVT. PERMITTED UNDER G O MS NO 1121 HEALTH)

# ★ దొంగ ★

కొట్టైవిరిగి జైలులోనే పడినందుకు ఉబ్బి తబ్బిబ్బయిపోయాడు. ఈ సారి కూడ తన పాచిక బాగానే పారింది. తను కోటలో పాగా వేశాడు. ఈపాటికి చిలకమ్మతో దివ్యంగా పెళ్ళి అయిపోతుంది. అనుకుంటూ ఆనందాబ్ధిలో ఈల వేసుకుంటూ... సిగరెట్టు పొగలు గ్రక్కుతూ... పాతపనిలోకి ప్రవేశించాడు మామూలుగా. వెనకనుంచి 304 వచ్చి బేడీలు తగిలించి తిన్నగా తీసికొని వెళ్ళాడు కోర్టుకి బజారులో ఉంచిన పాత కేడీని. అనుమానంమీద అరెస్టు చేసి.

కోర్టులో మామూలుగా జనమంతా గుంపులు గుంపులుగా కూడుకుంటున్నారు. గవర్నమెంటు ప్లీడరు ప్రశ్నలకి చిలకమ్మ సూటిగా జవాబులు చెబుతూ నేఉంది.

"ఈనగ నువ్వేతీశావా?" అడిగాడు ప్లీడరు ఆనగని చూపిస్తూ.

"ఔను!" అని స్పష్టంగా ఉచ్చరించింది చిలకమ్మ.

"ఎప్పుడు!" కాస్త అధికారంగానే అడిగాడు అతను.

"మొన్న ఆదివారం రాత్రి!"

"ఎందుకు తీశావు?"

"నాకు పెట్టుకోవాలని మనుసేసింది."

"ఇంతకు ముందెన్నిసార్లు యిలా దొంగతనం చేశావు? నీ ఒంటిమీదఉన్న నగలన్నీ అట్లాంటి బాపతేనా?"

"లేదండి. ఇదే మొదటిసారి"

"నీకు పెళ్ళి అయిందా?"

"లేదు."

"అయితే...నీకు చిట్టాడేమవుతాడు?"

"చిట్టా డెవరండీ?" అడిగింది మళ్ళీ ఆశ్చర్యంగా.

"నువ్వు ఇక్కడ ప్రశ్నలు వెయ్యకూడదు."

"నాకు చిటాడు తెలియదండీ!" అతి అమాయకంగా జవాబుచెప్పింది.

"చిట్టాడు దీన్ని తీసి నీకిచ్చాడంటాను... అంటే నువ్వీ దొంగతనం చెయ్యలేదంటాను దానికేమంటావు? అడ్డుప్రశ్న వేశాడు."

"శుద్ధ అబద్ధం! అది నే నే తీశాను... నేనే దొంగని..." అంది ఆత్రంతో కూడిన కంఠస్వరంతో.

"మరి ఆపిల్ల నువ్వు తియ్యలేదంటూందేం?" క్రాస్ ఎగ్జామిన్ చేశాడు... ప్లీడరు.

"ఆ పిల్లకేం తెలుసండీ! పసిపిల్ల... వెనకనుంచి వెళ్ళి నేనే తీశానండి.!" ఆవేశంతో అరుస్తోంది చిలకమ్మ బోనులో పులిలాగ.

బోను కవతల నుంచున్న చిట్టాడు భూమి

లోకి దించుకు పోతున్నాడు. చిలకమ్మ పలుకులు అతని నరనరాల్ని రంపంతో చెక్కుతున్న ట్లనిపించింది. ఛీ! ఇలాంటి చిలకమ్మ పలుకుల్నేగా తను అలక్ష్యంగా తీసి పారేశాడు. తను చేతులారా అనంతరాశిని కాల తన్నుకుంటున్నాడు. అతని మనస్సు చలించిపోతూంది. "నేనే తీశాను!" అని కోర్టువారిముందు గొంతుక చించుకోవాలని అనిపించింది. కాని అతనిమాటలు గొంతు పెగిలి ఇవతలికి రావడంలేదు కలలోలాగ "మూడు నెలలు జైలు!" అని జడ్జీ శిక్ష విధించినప్పుడు అతని చెవుల్ని అతనే నమ్మలేక పోతున్నాడు. అతనిచుట్టు భూమి గిరగిరా తిరిగిపోతూంది. తలుపులు గట్టిగా పట్టుకొని నిలబడ్డాడు. ఇంక తను చిలకమ్మని ఏ మొహం పెట్టుకొని చూడగలడు? తనకోసమేనా చిలకమ్మ ఇంత పనిచేసింది? "ప్రేమ అంటే ఇదా!" ఈ వేళేమిటి?— ఆనాడు చిన్నతనంలో జాకాలు తీసికొన్నప్పుడుకూడ...అంతే. పోలీసు వాళ్ళనే డిలకొట్టేసింది. నిజంగా చిలకమ్మతో తనని పోల్చి చూసుకుంటే చిలకమ్మ కాలిగోటికైనా పోలడు. చిన్నప్పటి నుంచీ కంటికిరెప్పలా కాపాడుకుంటూంది. తనో చేతులారా జైలుకప్పచెప్పేశాడు! ఇంక తన్ను ఎవ్వరూ క్షమించరు! అసలు తను క్షంతవ్యుడు కాడు. తను జైలుకి వెళ్లినప్పుడల్లా చిలకమ్మ ఎంత బాధపడేదో ఇప్పుడుకదా తనకి తెలిసివస్తూంది. చివరకి చిలకమ్మ తనకి కనువిప్పు కలిగించింది. నిజంగా తనది హృదయంకాదు శిల!...చిలకమ్మ తనచేయి జారిపోయింది. తన జీవితంలోనుంచే...శాశ్వతంగా జారిపోయింది.

మూడు నెలలు...పన్నెండు వారాలు... తొంభైరోజులు, మూడువేల వందల గంటలూ... రాత్రింబగళ్ళు...పూటకోక యుగంలా గడిచింది. నిజానికి జైలుకివెళ్ళింది చిలకమ్మ కాదు. తను! ఆ మూడు నెలలు తను ఆ జైలు చుట్టూ కాళ్ళు బలపాలు కట్టేలా పిచ్చివాడిలా ప్రదక్షిణాలు చేశాడు. జైలు గుమ్మంలోనే పడిగాపులుపడి ఉండేవాడు.

మూడు నెలలూ నిండి ఆ వేళ చిలకమ్మని విడుదల చేశాడు. ఆరుగంటలకే నైట్ డ్యూటీ నుంచి వచ్చి జైలు గేటుకి ఇవతలగా వున్న గుడి అరుగు ప్రక్కన చిన్న సందులో మొదట్లో రెండు చేతులూ కట్టుకొని పారా ఇస్తున్నాడు. జైలు గంటలు ఎనిమిది కొట్టే కొడుతూండగానే చిలకమ్మ వచ్చి తిన్నగా ఆ గుడిలోపలి అరుగుమీద కూర్చుంది. చిలకమ్మ ఒక్కరంగుచిలక కాదు. పంచవన్నెల చిలక. చిలకమ్మ శృంగారం చూరగొంటూ రెప్పపాటు వెయ్యకుండా అరనిముషం ఆలోచిస్తున్నాడు చిట్టాడు. చెంపకి చెయ్యి ఆనించుకుని ఒయ్యారంగా కూర్చున్న చిలుకమ్మ, మామిడి పిందెల తోపురంగు, అంచుగల చిలకపచ్చరంగు చీర కట్టుకొని తోపురంగు క్రేపుసిల్కు జాకెట్టు తొడుక్కొని శ్రీరంజనిలా నిలిచి చూపులూ— తనూను. చెక్కిళ్ళ కానించుకొని వున్న ఆ చేతి జమీందారీ ఉంగరంలో రాళ్ళు, దానికి పోటీగా చెవులలోంచి మెరుస్తూన్న మామిడి పిందెల దుద్దులజోడు, జోడుకుమించి మించిన నెమిలి ఆకారంలోను, శ్రీ ఆకారంలోను రెండు ముక్కులకీ గున్న ఆ బేసరుల మెరుపులు అన్నీ మిళితమై చిలకమ్మ మొత్తం ఒక రత్నంలా మెరిసిపోతూ కూర్చుంది.

"నువ్వు బాగా చిక్కిపోయావు!" అని అన్నాడు—వెనకనుంచి వచ్చి చిలకమ్మ పక్కగా నుంచుని చిట్టాడు.

చిలకమ్మ గతుక్కుమంది—ఆ వని తలంపుగా జరిగిన సంఘటనకి. ఒక్కసారి క్రీగంటితో చూసి తల దించేసుకుంది.

"నువ్వింత పని చేస్తావని కలలోకూడా అనుకోలేదు...అతని కంఠంలో జీరపడింది.

"...................."

"చిలకా చూశావా! ఇదిగో రాత్రిళ్లు మిల్లులో నైట్ డ్యూటీ చేసి దాంతో సంపాదించిన డబ్బుతో చేయించిన...చిన్నప్పుడు నీ చెవినుండి లాక్కున్న నీరాళ్ల జూకాలు!" అంటూ చెయ్యి విప్పి చేతిలో పెట్టాడు.

"ఇదిగో ఈ మల్లెమొగ్గలు పెళ్లను చూశావా? పగలల్లా ఆఫీసులో పనిచేసి చేయించాను పేరట్ నీకోసమే!" అంటూ ఆమె మెడలో స్వహస్తాలతో అలంకరించాడు చిట్టాడు. చెట్టుమీద కూర్చున్న చిలక, గోరువంకలు కిచకిచ మన్నాయి.

"ఈ వేళకోసం... ఈ శుభసమయంకోసం ఎన్ని మొక్కులు మొక్కుకున్నానో ...అదిగో ఆ అమ్మవారే సాక్షి! నేను నిన్ను దూరం చేసుకున్నాను, నువ్వు నన్ను మరింత శాశ్వతంగా నీవాడినిగా చేసుకున్నావు నేను నిన్ను పోగొట్టుకున్నాను. నువ్వు నన్ను సంపాదించుకున్నావు. నేను ఓడిపోయి గెలిచాను.

ఈ వేళ ఆఫీసుకి సెలవుపెట్టి వచ్చాను. నీ కోసమే" అని గడ్డం పట్టుకొని పైకెత్తి కళ్ళల్లోకి చూశాడు చిట్టాడు. ఆ చూపులో ఏ ఆకర్షణ ఉందోగానీ అతన్నే ఒళ్లంతా కళ్లు చేసుకొని చూస్తూ కూర్చుంది చిలకమ్మ. నాలుగు కళ్లు పువ్వవర్షాలు కురిపించాయి. చిట్టాడు చిలకమ్మను చెయ్యి పట్టుకొని పైకి లేవదీశాడు. ఇద్దరూ బయలుదేరారు. నాలుగు కాళ్లు అవ్యక్తంగా చిట్టాడి ఇంట్లోకే గృహప్రవేశం చేశాయి. ★


**F R E E**

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact:
MADAN MANJARI PHARMACY
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు: Honesty Tea Depot, opp. Plaza cinema
Dadar, Bombay.



**LEUCODERMA**

(శ్వేత కుష్ఠ)

తలన యింతమాత్రం భయపడనక్కరలేదు. మావద్ద గల ప్రఖ్యాత ఆయుర్వేద ఔషధములు సులభముగా, నమ్మకంగా తెల్ల, ఎఱ్ఱ మరేరకమైనపొడలైన, శరీరంలో యేభాగమునందున్నా పోగొట్టును. వేనకువేలు మా మందుల విజయమునుగూర్చి ప్రశంసిస్తున్నారు. పైపూత, లోనికి మందు సీసా 1 టికి

రు. 7/- మాత్రమే.

Vaidyaraj Ramsharam Lalgupa
(AP.)PO. Rajdhanwar(H.Bagh)



పెరీరా వారి

**షీమార్**

కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును

వ్యాపార వివరములకు వ్రాయండి
పెర్రీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

52-T6



**డాక్టర్ డిగ్రీ పొందండి!**

ఇంటిలో తీరికగా కూర్చొని వుంటేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిష్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeo-opathic College
(AWM) Jullundur City.